# ముకుందమాల

(మహా శ్రేయస్సు, కుటుంబ సుఖ, సౌఖ్యాల కోసం)

మైథిలీ వెంకటేశ్వరావు

సరస్వతి పబ్లికేషన్స్

అరండల్‌పేట, విజయవాడ.

# ముకుందమాల

*("శ్రీ అష్టలక్ష్మీసిద్ధి గ్రంథం నుండి)*

**కాపీరైట్: గూటూరి వెంకటేశ్వరరావు**

**(మైథిలీ వెంకటేశ్వరరావు)**

**మొదటి ముద్రణ:**

**2015**

**వెల: రూ. 20/-**

# ముకుందమాల

(మహా శ్రేయస్సు, కుటుంబ సుఖ, సౌఖ్యాల కోసం)

**ఘుష్యతే యస్యనగరే రఙ్గయాత్రా దినేదినే**
**తమహం శిరసావన్దే రాజానం కులశేఖరమ్ ॥**
**శ్రీవల్లభేతి వరదేతి దయాపరేతి**
**భక్తప్రియేతి భవలుణ్ఠనకో విదేతి**
**నాథేతి నాగ శయనేతి జగన్నివాసే**
**త్యాలాపనం ప్రతిపదం కురుమే ముకున్దః ॥ 1**

ఓ కృష్ణా! పరంధామా! శ్రీ వల్లభా! నారాయణా! దయాపరుడా! భక్తప్రియా! భవబంధాలను తొలగించు స్వామీ! నాథా! నాగశయనా! జగన్నివాసా! నాకు ఎల్లప్పుడునూ నీ నామాలను గుర్తుకు వచ్చేట్టుగా, నిన్ను స్మరించేటట్టుగా చేయి ముకుందా.

**జయతు జయతు దేవో దేవకీనందనోఽ యం**
**జయతు జయతు కృష్ణో వృష్ణివంశ ప్రదీపః**
**జయతు జయతు మేఘశ్యామలః కోమలాఙ్గః**
**జయతు జయతు పృథ్వీభారనాశో ముకున్దః ॥ 2**

దేవకీ పుత్రుడైన దేవదేవునికి జయము

మహాజయము. వృష్ణి వంశమునకు కీర్తితెచ్చి నటువంటి శ్రీకృష్ణునకి జయము మహా జయము. నీలమేఘశ్యాముడూ, అత్యంత సుకుమారుడు అయిన శ్రీకృష్ణునకు జయము మహా జయము. ఈ భూమిభారాన్ని తగ్గించడానికి పృథ్విపై అవతరించిన మనోహరుడైన మురళీ కృష్ణునకు జయము జయము.

**ముకున్దమూర్ధ్నా ప్రణిపత్య యాచే భవన్త మేకాన్తమియ న్తమర్థం**
**అవిస్మృతి స్త్వచ్చరణారవిన్దే భవేభవేమే2 స్తు భవత్ప్రసాదాత్॥ 3**

ముకుందుడా! నీకు భక్తితో శిరస్సు వంచి నమస్కరించి యాచన చేస్తున్నాను, అర్థిస్తున్నాను. నా మీద దయుంచి ప్రీతితో నేను చేసే విన్నపమును వినుము. ఈ జన్మయే కాదు ఎన్ని జన్మలెత్తినను నీ పాదారవిందములపై నా మనస్సు నిత్యము నిలిచి ఉండేటట్లు, లగ్నమయి ఉండేటట్లు నన్ను ఆశీర్వదించు.

**నాహం వన్దే తవ చరణయోర్ద్వన్ద్వ మద్వన్ద్వహేతోః**
**కుమ్భీపాకం గురుమపి హరే నారకం నాపనేతుమ్**
**రమ్యారమామృదుతనులతా నన్దనేనాపి రన్తుం**
**భావేభావే హృదయభవనే భావయేయం భవన్తమ్॥ 4**

శ్రీకృష్ణా! పరంధామా! నిన్ను ఆశ్రయించు వారి పాపాలను తొలగించే దయగల హృదయుడవు. నేను ఎన్ని జన్మలెత్తినా నీ పాదారవిందాలను ఆశ్రయించేలా చేయమని నిన్ను ప్రార్థిస్తున్నాను. నీ కృప, ఆశీర్వాదం నా మీద ఉన్న నేను సంసార బంధాలనుంచి సునాయాసంగా విముక్తుడనవుతాను. నిన్ను ప్రార్థించకుండా, నిన్ను స్మరించకుండా, నిన్ను ఆశ్రయించకుండా ఎన్ని సమస్యలు తీరినా, కష్టాలు మాయమైనా, అపార ధన సంపదలొచ్చినా, కుమ్భీపాకాది నరకాల బారిన పడకుండా తప్పించుకున్నా, స్వర్గభోగాలు లభించినా అవి నా ఆత్మకు శ్రేయస్సు కలిగించే విషయములు కావు.

**నాస్థా ధర్మే న వసునిచయే నైవ కామోపభోగే**
**యద్భవ్యం భవతు భగవన్ పూర్వకర్మానురూపమ్**
**ఏతత్ప్రార్థ్యం మమ బహుమతం జన్మజన్మాంతరేఽపి**
**త్వత్పాదామ్భోరుహయుగగతా నిశ్చలా భక్తిరస్తు ॥ 5**

ధర్మ, అర్థ, కామములనే మూడు విషయముల గురించిన కోరిక నాకు ఏ మాత్రం లేదు. కామం గూర్చిన కోరిక, అమితమైన అపార ఐశ్వర్యం నా

సొంతం కావాలనే ఆశలు నాకు ఏమీ లేవు. నేను పూర్వజన్మలో చేసిన కర్మల కారణంగా నాకు లభించే ధనం.... నీవిచ్చిన ఆ ధనం నాకు చాలు. స్వామీ... మహాత్మా... నేను నిన్ను పదే పదే ప్రార్థించి, వేడుకుని కోరుకునేది ఏమనగా నేను ఎన్ని జన్మలెత్తినా నా మనస్సులో నీ పాదారవిందాలపైన భక్తిని ఏ మాత్రం తొలగక స్థిరంగా, నిశ్చలంగా ఉండే విధంగా చేయమని.

**దివి వాభువి వా మమాస్తు వాసో**
**నరకే వా నరకాన్తక ప్రకామమ్**
**అవధీరిత శారదారవిన్దౌ**
**చరణౌ తే మరణేపి చిన్తయామి ॥ 6**

ప్రభూ! నా పూర్వజన్మ కర్మల ఫలంగా నాకు స్వర్గప్రాప్తి లభించినా లేదా నరక ప్రాప్తి లభించినా, భూమిపై మానవునిగా జన్మ లభించి ఆ ప్రకారంగా సుఖదుఃఖాలు పొందినా నాకు వాటి గూర్చిన ఎట్టి ఆలోచన లేదు.

నాకు ఏ విషయము పట్ల ఆనందం కలుగుతుందీ అంటే అది నా మరణ సమయంలో కూడా నీ చరణారవిందములపై తలంపు కలిగి ఉండటమే.

కావున ఆ ఆనందం... ఆ పరమానందం నాకు లభించే విధంగా నీవు నన్ను దయతో కరుణించు... ఆ ఆనందాన్ని మహా ప్రసాదంగా నాకు ప్రసాదించు.

**కృష్ణ! త్వదీయపద పఙ్కజపఞ్జరాన్త-**
**మద్యైవ మే విశతు మానసరాజహంసః**
**ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః**
**కణ్ఠావరోధనవిధౌ స్మరణం కుతస్తే ॥ 7**

కృష్ణా! నీ పాదాలనే పద్మాల యందు నా మనస్సనే రాజహంసను ఈ క్షణం నుంచే నిలచేటట్టు కరుణించు తండ్రీ. నాకు మరణం సంభవించి నా ఆత్మ శరీరాన్ని వీడే సమయంలో కఫవాతపిత్తాలు నా కంఠాన్ని పట్టేస్తున్నప్పుడు నీ స్మరణను చేయలేనేమో.... ఆ కారణం చేత ఈ క్షణం నుండే నీ స్మరణను కలుగుచేయి.

**చిన్తయామి హరిమేవ సన్తతం మన్దమన్ద హసితాననామ్బుజమ్**
**నన్దగోపతనయం పరాత్పరం నారదాది మునిబృన్దవన్దితమ్ ॥8**

చిరుమందహాసముతో విలసిల్లుతుండెడి వదనము కలిగిన గోవిందుడు, నందగోపాలుని తనయుడు, పరాత్పరుడు, వైకుంఠవాసుడు, నారదాదిమునులచే, మహర్షులచే, రాజర్షులచే

పూజింపబడెడి శ్రీమన్నారాయణుడిని సదా నేను స్మరిస్తున్నాను.

**కరచరణసరోజే కాన్తిమన్నేత్రమీనే**

**శ్రమముషిభుజవీచి వ్యాకులేఽ**

శ్రీహరి అనెడి మహాపూర్ణసరస్సు నందు నేను పూర్తిగా మునిగిపోయి వున్నాను. ఆ స్వామి కరచరణాలు తామరులగా, కాంతివంతమైన కనులు మీనాలుగా, విశాలమైన బాహువులు పెద్ద అలలగా ఉన్న ఈ సరస్సులోతెంతో కనుగొనలేనిది, సాధ్యముకానిది. తరతరాలుగా, యుగయుగాలుగా, జన్మజన్మలుగా సంసారమనే బంధాలతో బంధీయై దుఃఖాలను, సుఖాలను అనుభవిస్తున్న నాకు ఇప్పుడు శ్రీహరి అనే సరస్సు తటస్థించింది. దానిలో మునగడం వలన నేను నా సకల తాపాలన్నింటినీ మనసారా తీర్చుకున్నాను.

హృదయమా.... తెల్లని తామరల వంటి కనులను కలిగి భుజములందు శంఖ చక్రాలను ధరించి దివ్యమంగళ స్వరూపుడైన శ్రీగోపీవల్లభుడిని ఆ తేజోస్వరూపుడిని సదా స్మరిస్తూ ఉండు. శ్రీహరి పాదపద్మాలను స్మరించటం అనే అమృతానికి సరిసమానమైన సుఖం, అదృష్టం వేరొకటి లేరు కదా!

**మా భీర్మన్ద మనో విచిన్త్య బహుధా యామీశ్చిరం యాతనాః**
**నామీ నః ప్రభవన్తి పాపరిపవస్స్వామీ నను శ్రీధరః**
**ఆలస్యం వ్యపనీయ భక్తిసులభం ధ్యాయస్వ నారాయణం**
**లోకస్య వ్యసనాపనోదనకరో దాసస్య కిం న క్షమః ॥ 11**

తెలియక, తెలిసి పాపాలను చేశాను...ఎందర్నో బాధపెట్టాను. నేను నరకానికి వెళ్ళి ఎన్ని యాతనలూ, కష్టాలు అనుభవిస్తానో కదా అనే నరక బాధను గురించి భయపడ నవసరం లేదు? భక్తసులభుడు, పరమదయాళుడు, దయామయుడు, ఆపదలో రక్షించేవాడు అయిన శ్రీమన్నారాయణుని, ఆ వైకుంఠవాసుణ్ని సదా ధ్యానం చేస్తే ఎటువంటి

పాపాలు మన దరికి చేరవు. పాప బాధల నుండి శ్రీహరి, ఆ నారాయణ స్మరణ మనల్ని నిత్యం, సదా రక్షిస్తుంటుంది. శ్రీహరిని గూర్చి నా మనసు తెలుసుకోలేనంత కాలం ఎన్నో తప్పులు చేశాను... ఆ స్వామి భక్తిలో మునిగిన నేను స్వామిని ఆశ్రయించాను కాబట్టి నా పాపాలన్నీ నశించిపోతాయి.

సంసారమనే మహా సముద్రంలో చిక్కి, అధర్మములనే వాటితో మనసు చలించి, భార్యాబిడ్డల భవబంధాలను పోషించటమనే మహాబాధ్యతను నిర్వర్తిస్తూ, సుఖములనే నీటిలో మునిగి మళ్ళీ లేస్తూ, గమ్యం చేరటానికి నానా తంటాలు పడుతూ నావ అనే మార్గం కూడా లేక నానావిధ బాధలకు గురి అవుతున్న మనుజుల వ్యధలను పోగొట్టే మహాశక్తివంతమైన, వేగవంతమైన నావయే

శ్రీమన్నారాయణుడు. ఆ స్వామి భక్తి అనే నావ ఒక్కటే నాకు శరణ్యము.

అసాధ్యంగా, అగాధంగా కనపడుతున్న సంసారమనే మహా సాగరాన్ని ఏ విధంగా, ఎలా దాటాలా అని చింతించవలసిన అవసరం లేదు. శ్రీమన్నారాయణుని పాదపద్మాలపై సదా స్థిరచిత్తంతో భక్తిని కలిగించుకున్న ఎడల అదే... ఆ శక్తే, అనగా ఆ భక్తే వానిని సకల కష్టాల నుంచి, సంసార సాగరమనే సముద్రం నుంచి బైటికి లాగి సర్వదా కాపాడుతుంది.

మహా భక్తితో ఆశ్రయించిన వారి కోరికలను తీర్చే భక్తవరదుడా! భక్తసులభుడా! ముల్లోకాలను ఆవరించి ఉండే కరుణాసాగరుడా! ఆశ, కామము, మదం, మోహములను అలలుగా, భార్యను సుడిగుండముగా, సోదరులు, పుత్రులు మొసళ్ళ సమూహముగా కలిగిన సంసారమనే సముద్రములో మునిగి ఉండే మానవులకి నీ పాదపద్మములపై కలిగే భక్తే నావయై ఒడ్డుకు చేర్చి ముక్తినీ, పరమానందాన్నీ ప్రసాదిస్తుంది. ఇంతకు మించి ముక్తి మార్గం వేరొకటి, మరొకటి లేదు.

**మాద్రాక్షం క్షీణపుణ్యాన్ క్షణమపి భవతో భక్తిహీనాన్పదాబ్జే**
**మాశ్రౌషం శ్రావ్యబన్ధం తవ చరితమపాస్యాన్య దాఖ్యానజాతమ్**
**మాస్మార్షం మాధవత్వామపి భవనపతే చేతసాపహ్నువానా**
**న్మాభూవం త్వత్స పర్యావ్యతికరరహితో జన్మజన్మాన్తరేపి ॥ 15**

ఓ నారాయణా! మధుసూదనా! నేను ఎన్ని జన్మలెత్తినా క్షీణపుణ్యులై నీ పాదారవిందములపైన భక్తి లేని వారిని చూడకుండునట్టుగా, వినసొంపుగా ఉండెడి నీ మహిమలు కలిగిన మహోతియ్యటి గాథలను తప్ప వేరేవి చదవకుండా, వినకుండా ఉ

ండేట్టుగా, నీ గురించి  కూడా ఎరుగని వారి గురించి నేను ఆలోచింపకుండునట్టుగా, నీ పూజ చేయని వారిని నా కనుకొనలు సైతం చూడకుండా, కనపడనీయకుండా ఉండునట్టుగా నాకు ఆశీర్వాదమును ఇవ్వు.

**జిహ్వేకీర్తయ కేశవం మురరిపుం చేతోభజ శ్రీధరం**
**పాణిద్వన్ద్వ సమర్చయాచ్యుతకథా శ్శ్రోత్రద్వయత్వంశృణు**
**కృష్ణం లోకయ లోచనద్వయ హరేర్గచ్ఛాఙ్ఘ్రి యుగ్మాలయం**
**జిఘ్రఘ్రాణ ముకున్దపాదతులసీం మూర్ధన్నమాధోక్షజమ్ ॥ 16**

ఓ నాలుకా! సదా శ్రీధరుని గుణగణాలనే కీర్తించు, హృదయమా పరమాత్మని... ఆ స్వామిని నిరంతరము..సదా స్మరణ చేయుము, ఓ హస్తములారా శ్రీహరిని నిత్యం పూజించుము, కర్ణద్వయమా కేశవుని గాథలను చెవులారా వినసొంపుగా వినుము, ఇక ఓ కనులారా శ్రీవాసుదేవుడిని... శ్రీకృష్ణుని దివ్యమంగళ రూపాన్ని వీక్షించండి, పాదములు శ్రీహరి ఆలయానికి దారితీయాలి, ఓ నాసికా హరి పాదపద్మాలను ఆశ్రయించిన పవిత్ర తులసిని మాత్రమే

ఆఘ్రాణించు, శిరసా శ్రీమన్నారాయణునికి మాత్రమే మనసారా నమస్కరించు.

**హేలోకాశ్శృణుత ప్రసూతిమరణవ్యా ధేశ్చితిక్సామియాం**
**యోగజ్ఞాస్సముదాహర న్తిమునయో యాం యాజ్ఞవల్క్యాదయః**
**అన్తర్జ్యోతిరమేయమేక మమృతం కృష్ణాఖ్యమాపీయతాం**
**తత్పీతం పరమౌషధం వితనుతే నిర్వాణమాత్యన్తికమ్ ॥ 17**

మనుజులారా! పుట్టటం, గిట్టటం అనే వ్యాధులు మిమ్మల్ని పట్టి పీడిస్తున్నాయి. అటువంటి వ్యాధులకు చికిత్సను పూర్వమే యజ్ఞావల్క్యుడు వంటి యోగులు తమ యోగదృష్టితో కనుగొన్నారు.

ఆ చికిత్స ఎటువంటిదో మీకు చెప్పెదను తెలుసు కొనుము. అనంతకోటిసూర్యులతో సరిసమానమైన వెలుగుతో విలసిల్లుతున్న ఆ పరమాత్ముని నీ హృదయంలో నిరంతరమూ ధ్యానింపుము.

ఆ స్వామి అమృతమయమైన, దివ్యమైన నామాన్ని సదా స్మరింపుము. ఇంతటి పరమౌషధాన్ని తీసుకున్న, మనుజుని వ్యాధులు నశించి దివ్యమైన ఆనందం చేకూరటమే కాక జన్మాంతరమున ఆ

శ్రీమన్నారాయణుని సన్నిధానం ప్రాప్తిస్తుంది.

**హే మర్త్యాః పరమం హితం శృణుతవో వక్ష్యామి సంక్షేపతః**

**సంసారార్ణవమాపదూర్మి బహుళం సమ్యక్ర్పవిశ్యస్థితాః**

**నానాజ్ఞానమపాస్య చేతసి నమోనారాయణాయే త్యముం**

**మంత్రం స ప్రణవం ప్రణామసహితం ప్రావర్తయధ్వంముహుః ॥ 18**

ఓ మనుజులారా! కష్టాలనే అలలతో కలగలిసే సంసార సాగరాన్ని ఈదటం, దాన్ని దాటటం మీకు అపరిమితమైన కష్టము.

మనుజులారా ఎంతో హితమైన, అవసరమైన విషయమును సంగ్రహంగా తెలిపెదను... మనసులో ఉండెడి అనేకానేకమైన ఆలోచనలనూ, అనుమానాలనూ వదలి హృదయమందు 'ఓం నమో నారాయణ' అనే మంత్రాన్ని పలుసార్లు, అనంతమైన సార్లు భక్తితో స్మరించిన ఆ నామమే మిమ్మల్ని సంసారమనే సాగరం నుండి విముక్తి చేసి తరింపచేస్తుంది.

**పృథ్వీ రేణురణుః పయాంసి కణికాః ఫల్గుస్స్ఫులిఙ్గో లఘు**

**స్తేజో నిశ్వసనం మరుత్తనుతరం రన్ధ్రం సుసూక్ష్మం నభః**

**క్షుద్రారుద్రపితామహప్రభృతయః కీటాస్సమస్తాస్సురాః**

**దృష్టే యత్ర స తావకో విజయతే భూమావధూతావధిః ॥ 19**

హే నారాయణా! నీ యొక్క వైభవంలో భూమి నలుసంత దుమ్ము, సముద్రజలం చిన్నబిందువు, తేజస్సు మిణుగురు పురుగంత, వాయువు నిశ్వాసము, ఆకాశము సూక్ష్మరంధ్రమంత, రుద్ర బ్రహ్మాది మొదలైన దేవతలు నీ ముందు చిన్నవారుగా... అల్పులుగా కనిపించెదరు. ఓ వాసుదేవా, నీ వైభోగం అనంతము.

**బద్ధేనాంజలినా నతేన శిరసా గాత్రై స్సరోమోద్గమైః**
**కంఠేన స్వరగద్గదేన నయనే నోద్గీర్ణ బాష్పాంబునా**
**నిత్యం త్వచ్చరణారవిన్దయుగళ ధ్యానామృతాస్వాదినా -**
**మస్మాకం సరసీరుహాక్ష సతతం సంపద్యతాం జీవితమ్ ॥ 20**

ఓ మధుసూదనా! నారాయణా! మానవమాత్రులమైన మేము సదా మిమ్ములనూ, అన్ని వేళలయందు నీ పాదారవిందాలను ధ్యానిస్తూ, ఎంతో భక్తితో చేతులు జోడించి శిరస్సు వంచి నమస్కరించే విధంగానూ, మిమ్మల్ని కీర్తించు సమయంలో కంఠం భక్తితో గద్గదమవు విధంగా, శరీరం ఎంతో పులకించు విధంగా, కన్నులు ఆనందభాష్పాలతో నిండు విధంగా చేయుము...

అంతెందుకు మేము జీవించి ఉన్నంత కాలము నిరంతరము మా మనస్సులు నీ యందే నిమగ్నమై ఉండేట్టుగా మమ్మలను అనుగ్రహించాలని భక్తితో ప్రార్థిస్తున్నాను.

**హే గోపాలక! హే కృపాజలనిధే! హే సిన్ధుకన్యాపతే! హే కంసాన్తక!**
**హే గజేన్ద్రకరుణా పారీణ! హే మాధవ! హే రామానుజ! హే జగత్రయ**
**గురో! హే పుండరీకాక్ష! మాం హే గోపీజననాథ! పాలయ పరం**
**జనామి న త్వం వినా॥ 21**

ఓ గోపాలా! కరుణామూర్తీ! లక్ష్మీవల్లభా! రాక్షసవీరుడైన కంసుని సంహరించిన ప్రభూ! పిలిచినంతనే గజేంద్రుని రక్షించిన కరుణాజలనిధీ, మాధవా, రామానుజా, త్రిలోకములలో పూజించెడి మహానుభావా, పద్మముల వంటి కన్నులు కలిగిన స్వామీ, గోపీజనులకు ఇష్టుడైనవాడా! నన్ను రక్షింపుము. నీవు తప్ప నాకు మరెవ్వరు తెలియరు.

**భక్తాపాయభుజఙ్గగారుడమణి స్త్రైలోక్య రక్షామణిః**
**గోపీలోచన చాతకామ్బుదమణి స్సౌందర్యముద్రామణిః**
**యః కాన్తామణిరుక్మిణీ ఘనకుచద్వంద్వైక భూషామణిః**
**శ్రేయో దేవశిఖా మణిర్దిశతు నో గోపాలచూడామణిః ॥ 22**

భక్తులను అపాయాల నుండి రక్షించటంలో గరుత్మంతుడి వంటి వాడవు, ముల్లోకాలను రక్షించువాడవు, చాతక పక్షుల వంటి గోపికల కన్నులకు మేఘముల వంటి వాడవు, సౌందర్యానికి ప్రతిరూపమైన వాడవు, స్వచ్ఛమైన స్త్రీ మణియైన రుక్మిణీ దేవి కుచద్వయ మణిభూషణమైన ఒకే ఒక్క మణి, దైవశిఖామణి, గోపాల చూడామణివైన మధుసూదనా... ఓ నారాయణా... నీవు మాకు ఎల్లప్పుడును శ్రేయస్సునే కలిగించెదవు గాక.

**శత్రుచ్ఛేదైక మంత్రం సకలముపనిషద్వాక్యసంపూజ్య మంత్రం**
**సంసారోత్తారమంత్రం సముపచితతమస్సంఘ నిర్యాణ**
**మంత్రమ్**

**సర్వైశ్వర్యైకమంత్రం వ్యసనభుజగ సందుష్ట సంత్రాణమంత్రం**
**జిహ్వే శ్రీకృష్ణమంత్రం జపతప సతతం జన్మసాఫల్య మంత్రమ్॥**
**23**

శత్రువులను నశింపచేసెడి ఒకే ఒక మంత్రము, సకల ఉపనిషత్తుల వాక్యములచేత పూజింపబడే మంత్రము, సంసారం నుంచి మానవులను తరింపచేసే మంత్రము, అజ్ఞానమనే తమస్సును

మనస్సు నుండి నశింపచేసే మంత్రము, సకల ఐశ్వర్యాలను ప్రసాదించే మంత్రము, సకల దుర్వ్యసనములను హరింపచేసే మంత్రము, జన్మసాఫల్యమును కలిగించే మంత్రము అయిన 'శ్రీకృష్ణనామము' అనే మంత్రాన్ని ఓ జిహ్వా... అనగా ఓ నాలుకా... నీవు అన్ని వేళల స్మరింపుము.

**వ్యామోహప్రశమౌషధం మునిమనోవృత్తి ప్రవృత్త్యౌషధం**
**దైత్యేంద్రార్తికరౌషధం త్రిభువనే సంజీవనై కౌషధమ్**
**భక్తాత్యంతహితౌషధం భవభయ ప్రధ్వంసనై కౌషధం**
**శ్రేయః ప్రాప్తికరౌషధం పిబ మనశ్శ్రీకృష్ణదివ్యౌషధమ్‌॥ 24**

కోరికలనూ, వ్యామోహాలనీ ఉపశమింప చేసే ఔషధం నీ నామం. మనోవ్యధలను హరింపచేసి స్థిమితాన్ని ఇచ్చే ఔషధము, రాక్షసులనే మహామొండి వ్యాధులను నశింపచేసే ఔషధము, ముల్లోకాలకీ జీవం పోసే సంజీవిని వంటి ఔషధము, సంసారమనే భయాన్ని ధ్వంసం చేసే ఔషధము, శ్రేయస్సును అనుగ్రహించే ఔషధము అయిన 'శ్రీకృష్ణనామ'ము అనే దివ్య ఔషధాన్ని మనుజులారా మనసా జపించుము.

**ఆమ్నాయాభ్యసనాన్యరణ్యరుదితం వేదవ్రతాన్యన్వహం**

**మేధశ్ఛేదఫలాని పూర్తవిధ యస్సర్వేహుతం భస్మని**

**తీర్థానామవగాహానాని చ గజస్నానం వినాయత్పద**

**ద్వంద్వామ్భోరుహసంస్మృతిర్విజయతే దేవస్స నారాయణః॥ 25**

పరమాత్ముడైన శ్రీమన్నారాయణుని పాదపద్మాలపై మనస్సు నిలవకపోతే ఎన్ని వేదాలను చదివినా ఎట్టి ప్రయోజనం ఉండదు. అంతా శూన్యం. ఆ వేదాలలో చెప్పబడిన అన్ని కర్మలను విధి విధానంగా నియమాలను చేసినా ఫలితం ఉండదు. ఇక అన్నదానం, చెరువులూ, బావులూ వంటి వాటిని తవ్వించటం, సత్రాలు కట్టించటం వంటి పుణ్యకార్యాలు చేసినా ఫలితం ఖచ్చితంగా శూన్యం. పుణ్యతీర్థాలలో స్నానం చేసినా అది బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది కానీ ఎట్టి పుణ్యం లభించదు. గజము శుభ్రంగా స్నానం చేసి తిరిగి మట్టిని మీద పోసుకుంటే ఎట్టి ఫలితం ఉండునో శ్రీహరి చింతన లేకుండా చేసే ఏ కార్యమైనా పూర్తి వ్యర్థమే అవుతుంది.

మహా ఘోరపాపాలను చేసిన వారు సహితం 'నారాయణ' అనే పవిత్ర నామాన్ని ఉచ్ఛరించినంత మాత్రముననే అనేక శుభాలను స్వంతం చేసుకుంటారు. అటువంటి పవిత్ర నామాన్ని పూర్వ జన్మలో నేను ఉచ్ఛరించకపోవటం కారణంగానే నాకీ గర్భవాస దుఃఖం ప్రాప్తించింది.

మధుకైటభులను సంహరించిన ఓ స్వామీ! నేను ఎటువంటి యోగ్యతలనూ, అర్హతలనూ లేని వాడను కాబట్టే నీ పాదసేవ చేయటానికి అనర్హుడనయ్యాను.

కానీ నిన్ను సేవించు వారిలో నన్ను ఆఖరివాడిగానైనా నియమించి నన్ను అనుగ్రహించు స్వామీ. తత్కారణంగానైనా ఈ జన్మ ఎత్తినందుకు నా జన్మ ధన్యమౌతుంది. చరితార్థమవుతుంది.

**నాథే నః పురుషోత్తమే త్రిజగతామేకాధిపే చేతసా**
**సేవ్యే స్వస్య పదస్య దాతరి సురే నారాయణే తిష్ఠతి**
**యం కశ్చిత్పురుషాధమం కతిపయగ్రామేశ మల్పార్థదం**
**సేవాయై మృగయామహే నరమహోమూఢా వరాకావయమ్ ॥**

**28**

త్రిలోకాలకు అధిపతి అయిన పురుషోత్తముని మనస్సు నందు ధ్యానించినంతనే పుణ్యస్థానాన్ని ఇవ్వటానికి సిద్ధుడై ఉండే ఆ సర్వాంతర్యామి శ్రీమన్నారాయణుని స్మరించక తెలివితక్కువ వారు, వివేకం లేని అల్పుడైన అధికారి మెప్పు సంపాదించటానికి అతన్ని భజించి అతడిచ్చే అల్పమైన ధనానికి ఆశపడి తమ జీవితాలను అసలైన, అమూల్యమైన ధనాన్నిచ్చే స్వామి స్మరణని మరిచి వారి జీవితాలను వ్యర్థం చేసుకుంటారు. అట్టి వారితో నాకు పరిచయం కూడా వద్దు స్వామీ.

**మదనపరిహార స్థితిం మదీయే మనసి ముకున్ద పదారవిన్దధామ్ని**
**హరనయనకృశానునా కృశోసిస్మరసి న చక్రపరాక్రమం**
**మురారేః 29**

మదనుడా! నా మనస్సు భగవంతునిపై

లీనమయ్యే విధంగా నా మనస్సుకు మోహాన్ని కలిగించు.

మాధవుని కన్నుల నుంచి వచ్చే మంటల కన్నా తీక్షణమైన నారాయణుని సుదర్శన చక్రం యొక్క శక్తి నీకు తెలియకుండా ఉన్నదా ఓ స్వామీ!

**తత్త్వంబ్రువాణాని పరం పరస్మాత్ మధుక్షర న్తీవసతాంఫలాని**

**ప్రావర్తయ ప్రాఞ్జలిరస్మి జిహ్వేనామాని నారాయణ గోచరాణి ॥**

**30**

ఓ నాలుకా! చేతులను జోడించి ఉత్తమమైన సత్యాన్ని ఇచ్చే విషయాన్ని నీకు చెబుతాను వినుము. పుణ్యపురుషుల జన్మ తరించేలా చేసే సుమధురమైన నామాన్ని నీవు ఎల్లవేళలా... సదా స్మరిస్తూనే ఉండుము.

**ఇదం శరీరం పరిణామ పేశలం పతత్యవశ్యం శ్లథసన్ధిజర్ఝరమ్**

**కిమౌషధైః క్లిశ్యసి మూఢదుర్మతే నిరామయం కృష్ణరసాయనం**

**పిబ ॥ 31**

దుర్మత్తములను కలిగించే మూఢమైన మనస్సు కలిగిన ఓ మానవుడా! ~~ఈ~~ శరీరము అనేక సంధులను కలిగి దుర్లభమై ఉన్నది. ఇంక వయసు్స

మీదపడినప్పుడు మరింత క్షీణిస్తుంది. ఎన్నో అనారోగ్యాలతో ఈ శరీరం వృద్ధాప్యంలో కృశించి నశిస్తుంది. ఔషధాలను సేవించినంత మాత్రము తిరిగి యుక్తవయస్సు వస్తుందా.. లేక రోగాలు నశించి మరణం దరి చేరకుండా ఉంటుందా? రోగములనే కష్టాలు దరిచేరకుండా ముక్తిని ప్రసాదించే 'శ్రీకృష్ణ' నామాన్ని సదా ధ్యానించి తిరుగులేని ఔషధాన్ని శరీరానికి ఆ మహా అమృతతత్వాన్ని అందించుము.

ప్రభూ! నీ సహధర్మచారిణి లక్ష్మీదేవి అనీ, నీ కుమారుడు బ్రహ్మ అనీ, నిన్ను స్తోత్రం చేసేవాడు వేదపురుషుడనీ, నీ పరిచారికలు దేవతలనీ, నీ అనుగ్రహం మోక్షమనీ, నీ మాయే సకల ప్రపంచమనీ, నీ తల్లి దేవకీదేవి అనీ, నీ స్నేహితుడు అర్జునుడనీ....

ఈ విషయములే నాకు తెలుసు కానీ వర్ణింప చాలని, చెప్పలేని, లిఖించిలేని నీ మహిమ గూర్చి పూర్తి అవగాహన ఎట్టి స్థితిలోనూ నా మనస్సు తెలుసుకొనలేనిది.

జగములన్నింటికీ గురువైన శ్రీకృష్ణుడు సదా మమ్ము రక్షించుగాక! నేను మనసారా భక్తితో భగవానుడికి... ఆ నారాయణుడికి నమస్కరిస్తున్నాను. మధుసూదనుడిచేతనే రాక్షసులు సంహరించబడ్డారు. అట్టి కృష్ణ భగవానునికి నమస్కారము. ఆ కృష్ణుని వల్లనే ముల్లోకాలు రక్షింపబడుచున్నవి. అనంతాన్ని తనలో ఇముడ్చుకున్న శ్రీకృష్ణుడికి నేను సదా దాసుడను... హే ప్రభూ.. నీ దాసుడనైన నన్ను సదా రక్షించుము.

హే స్వామీ! ఒడ్డే లేని అనంతమైన సంసారమనే మహాసాగరంలో మునిగి వ్యధచెందుతున్న ఈ దాసానుదాసుడిని, దీనుడిని నీవు అనుగ్రహించుము. పరమకారుణ్యమూర్తివైన నీవు తప్ప వేరెవ్వరూ నన్ను రక్షింపలేరని భక్తితో నిన్ను నమ్మి ఉన్నాను. పురుషోత్తముడివైన నీవే నన్ను సదా రక్షించాలి.

**నమామి నారాయణ పాదపఙ్కజంకరోమి నారాయణ పూజనంసదా**

**వదామినారాయణ నామ నిర్మలం**

**స్మరామినారాయణతత్త్వమవ్యయమ్ ॥ 35**

నారాయణుడి పాదపద్మాలకు నిర్మలమైన మనస్సు కలిగి భక్తితో వందనాలను సమర్పిస్తున్నాను. మనసా వాచా ఆ శ్రీమన్నారాయణుడినే పూజిస్తున్నాను. స్వచ్ఛమైన మనస్సుతో నారాయణ నామాన్ని స్మరిస్తున్నాను. ఎంత ఉచ్ఛరించినా,

స్మరించినా తరిగిపోని నారాయణ తత్త్వమును మనస్సునందు భక్తితో ధ్యానిస్తున్నాను.

**శ్రీనాథ నారాయణ వాసుదేవ శ్రీకృష్ణభక్తప్రియ చక్రపాణే!**
**శ్రీపద్మనాభాచ్యుతకైటభారే శ్రీరామపద్మాక్షహరేమురారే ॥**
**36**

**అనన్త వైకుంఠ ముకున్ద కృష్ణ**
**గోవిన్ద దామోదర మాధవేతి !**
**వక్తుంసమర్థోఽపి న వక్తి కశ్చిత్**
**అహో! జనానాం వ్యసనాభిముఖ్యమ్ ॥ 37**

శ్రీనాథా! నారాయణా! వాసుదేవా! శ్రీకృష్ణా! భక్తప్రియా! చక్రపాణీ! శ్రీపద్మనాభా! శ్రీ అచ్యుతా! ఓ కైటభారీ! శ్రీరామా! పద్మాక్షా! శ్రీహరి! మురారీ! అనంతవైకుంఠ ముకుంద కృష్ణా! గోవిందా! దామోదరా! మాధవా! భగవంతుని పవిత్రనామాలైన ఈ నామములను స్మరించటానికి మానవులకి సామర్థ్యం కలిగివున్నా వారు ఉచ్ఛరించకపోవటం ఎంతో బాధాకరం.. దురదృష్టం. కేవలం స్మరించినంత మాత్రముననే కోరికలను తీర్చి అనుగ్రహాన్ని ప్రసాదించే భగవంతుని ఈ నామాలను స్మరించటం అనే మంచి కార్యాన్ని ప్రక్కన ఉంచి

అన్యమైన విషయాల గూర్చి ఎంతో ఆసక్తితో అవే పరమానందాలని భావించి కాలాన్ని వాటి యందు గడపటం ఎంతో దురదృష్టకరం... బాధను కలిగించే విషయం.

అనంతడు, అవ్యయమైనవాడు, హృదయమనే పద్మములో ఎల్లప్పుడు వెలసి ఉండేవాడు. స్థిరమైన చిత్తమును కలిగి ఉండేవానికి సదా అభయాన్ని ఇచ్చేవాడు అయిన శ్రీమహావిష్ణువును ఎవరు నిత్యం ధ్యానం చేస్తారో వారికి ఆ నారాయణుని అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండి సకల అభీష్టములు నెరవేరుతాయి.

**క్షీరసాగరతరఙ్గశీకరాసార తారకితచారుమూర్తయే!**
**భోగిభోగశయనీయశాయినే మాధవాయ మధువిద్విషేనమః**
**39**

క్షీరసాగరంలో ఆదిశేషుశయనుడై, ఎడమవైపు వొత్తిగిలి శయనించి లక్ష్మీసమేతుడై ఉన్న శ్రీమహావిష్ణువుపై పడిన క్షీరబిందువులు ఆకాశంలో

మహావెలుగుతో వెలిగే నక్షత్రముల వలే ప్రకాశిస్తున్నాయి.

ఒక మలయాళ రాజ్యంలో అనంతశయనమను ప్రదేశంలో కులశేఖరుడనే మహారాజు నివశించేవాడు. సదా భగవంతునిపై భక్తి, చింతనలను కలిగిఉండెడి వాడు. రాజు మిత్రులు ద్విజన్మవర, పద్మశరుడనే వారిరువురూ సమస్త వేదాలను గ్రహించిన వారై ఉత్తమ పండితులుగా ప్రసిద్ధి చెందారు. అట్టి ఉత్తములైన కవులను తన ఆస్థానంలో కలిగిన ఉన్న కులశేఖర మహారాజు ~~ఈ~~ ముకుందమాలా స్తోత్రాన్ని రచించారు.

ఇది చదివిన వారికి మనసులోంచి శోకం తొలగిపోతుంది. బాధలు దూరమవుతాయి. ఉదయం పూజానంతరం చదవడం శుభం.

-శుభమస్తు-